Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 153 | Friday : 28.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :153 | మంగళవారం : 28.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్: 9440815774




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కడప :** తొలిసారి దేవుని గడప కడపలో మహానాడు నిర్వహిస్తున్నామని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ సారి మహానాడు చరిత్ర సృష్టించబోతోందని ఆయన స్పష్టం చేశారు. కడప మహానగరం వేదికగా మంగళవారం మహానాడు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈ సభలో పార్టీ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ స్థానాలకుగానూ 7 చోట్ల తెలుగుదేశం పార్టీ గెలిచిందన్నారు. ఈసారి మరింత కష్టపడి మొత్తం 10 స్థానాలు గెలవాలని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. కార్యకర్తల పోరాటం వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎత్తిన జెండా దించకుండా కార్యకర్తలు పోరాటం చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కారని పేర్కొన్నారు. అంతేకాదు.. అక్రమ కేసులు పెట్టి హింసించారన్నారు. ఇక ప్రశ్నించిన కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారని ఆయన తెలిపారు. పసుపు సింహం చంద్రన్నను దారుణంగా చంపారన్నారు. అలాగే ఎంతో మంది కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారని వివరించారు. కార్యకర్తల పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. పార్టీ కార్యకర్తల త్యాగాలను వృథా కానివ్వమని ఈ సందర్భంగా ఆయన కేడర్‌కు భరోసా ఇచ్చారు.తన పాదయాత్ర నుంచి లోకేష్ యువగళం వరకు.. కార్యకర్తల్లో అదే స్ఫూర్తి, అదే పోరాట పటిమ ఉందన్నారు. జెండా మోస్తున్న కార్యకర్తలే.. టీడీపీ బలమని ఆయన అభివర్ణించారు. తెలుగు జాతి అభివృద్ధి కోసమే టీడీపీ పని చేస్తుందని స్పష్టం చేశారు. పటేల్ - పట్వారీ వ్యవస్థ రద్దు, బీసీలకు రాజ్యాధికారం తదితర అంశాలు తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమైనాయని వివరించారు. అలాగే రూ.2 కిలో బియ్యం, సబ్సిడీ కరెంట్ కూడా ఈ పార్టీనే తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అన్ని ప్రాంతాలు, వర్గాల అభివృద్ధే తమ పార్టీ లక్ష్యమని ఆయన వెల్లడించారు.

గతంలో విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. పాలన అంటే వేధింపులే అన్నట్లుగా గతంలోని పాలకులు వ్యవహరించారన్నారు. తెలుగుదేశంతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుం దని సీఎం చంద్రబాబు తెలిపారు. బీసీలను అధికారంలో భాగస్వాములం చేశామన్నారు. అవినీతి రహిత పాలనను అందిస్తున్నామని చెప్పారు. ఇక ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడ్డామని స్పష్టం చేశారు. జవాబు దారీ వ్యవస్థను దేశానికే పరిచయం చేశామన్నారు. భావితరాల భవిష్యత్ కోసం కార్యక్రమాలు రూపకల్ప నకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రం ఫస్ట్ అనేదే టీడీపీ నినాదమని ఆయన పేర్కొన్నారు.

కార్యకర్తల కష్టానికి గౌరవం, గుర్తింపు ఇచ్చి సంక్షేమా న్ని అందిస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఎజెండాగా పార్టీ ప్రస్థానం సాగుతోందని తెలిపారు. సంక్షేమం, సంస్కరణలు, అభివృద్ధికి టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అని ఆయన స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని చెప్పారు. ఇక 2047 నాటికి జీరో పావర్టీ సాధిస్తామని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రజల్లో ఆర్థిక అసమానతలు తగ్గిస్తామన్నారు. అందరూ ఆరోగ్యం, ఆనందంగా ఉండాలన్నదే తమ విధానమని తెలిపారు.

రాజకీయాల్లో విలువలు పెంచిన ఏకైక పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీగా పుట్టి.. జాతీయ స్థాయిలో ఎదిగామన్నారు. పార్టీ పనైపోయిందన్న వారి పనే అయిపోయిందన్నారు. ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభా లను ఎదుర్కున్నామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నీతి, నిజాయితీకి టీడీపీ బ్రాండ్ అని ఆయన అభివర్ణించారు.

ప్రతి క్షణం ప్రజల కోసమే పనిచేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని నిలబెడుతున్నామన్నారు. 2024లో ఏపీ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చాయని తెలిపారు. కూటమి పాలనతో ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. 2024 ఎన్నికల ఫలితాలతో ప్రజల్లో ఆశలు చిగురించాయని చెప్పారు.

ఇక వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీ తమ విధానమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నేరస్తులకు చోటు లేదన్నారు. ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామని హెచ్చరించారు. తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని స్పష్టం చేశారు. నేరస్తులు ఎక్కడున్నా వారిని వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీలేని పోరాటం చేశామని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతిపరులను తరిమేశారని తెలిపారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యతను మనకు ప్రజలు అప్పగించారన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఏడాదిలో మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ చేపడతామన్నారు. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతో కలిపి 3 విడతల్లో రూ.20 వేలు అందేస్తామని తెలిపారు.

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని కేంద్రానికి ఆయన సూచించారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్ద నోట్ల అవసరం లేదని.. వాటి రద్దుతోనే అవినీతిని అరికట్టగలమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రాజెక్టులు ప్రారంభించి.. పూర్తి చేసిన పార్టీ టీడీపీని గుర్తు చేశారు. 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్‌ను రాష్ట్రానికి తీసుకు వచ్చామని వివరించారు. గత ఐదేళ్లలో ఒక్క పైసా కూడా ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టలేదని మండిపడ్డారు. ఈ ఏడాదే హంద్రీనీవా పనులు పూర్తి చేసి.. నీళ్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాయలసీమ రైతులను బలోపేతం చేసేలా.. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. తెలుగు జాతి ముందు ఉండాలంటే.. టీడీపీ ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



## పాక్‌కు దమ్ము లేదు..


- అందుకే ఉగ్రవాదులను పంపుతోంది
- 1947లో భారతమాత రెండు ముక్కలుగా విడిపోయింది
- ఆ రాత్రే కశ్మీర్ గడ్డపై మొదటి ఉగ్ర దాడి జరిగింది
- ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదుల సహాయం తీసుకుని పాకిస్తాన్ ఇండియాలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకుంది.
- శరీరం ఎంత బలంగా లేదా ఆరోగ్యంగా ఉన్నా.. ఒక ముల్లు(ఉగ్రవాదం) నిరంతర నొప్పిని కలిగిస్తుంది

# థియేటర్ల వివాదం..

## జనసేన ఆదేశాలు ఇవే

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

థియేటర్ల బంద్ వివాదం నేపథ్యంలో జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రాజమండ్రి ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి అత్తి సత్యనారాయణను తొలగించింది. థియేటర్ బంద్ వెనక సత్యనారాయణ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో నిజానిజాలు తేలే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అధిష్టానం ఆదేశించింది.జూన్ 1న సినిమా థియేటర్ల బంద్ వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఈ వ్యవహారంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 12న పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ రిలీజ్ నేపథ్యంలో కుట్ర పూరితంగానే ఈ వ్యవహారం నడుస్తోందని ఇప్పటికే నిర్ధారించారు. ఇందులో తమ పాత్ర లేదని నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ చెప్పినప్పటికీ ప్రభుత్వపరంగా పార్టీపరంగా జరిపిన విచారణలో కొంతమంది నేతల పేర్లు బయటకు వచ్చాయి. అందులో ప్రధానంగా జనసేన పార్టీకి చెందిన రాజమండ్రి నేత అత్తి సత్యనారాయణ పేరు వినిపిస్తోంది. థియేటర్ల బంద్‌కు సంబంధించి మంత్రి కందుల దుర్గేష్ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టగా.. ఈ వ్యవహారంలో సత్యనారాయణ పాత్ర ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. అంతే కాకుండా థియేటర్ల బంద్ అంశం తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రారంభమైందని, అక్కడి నుంచే తెలంగాణకు ఆపాదించారంటూ దిల్ రాజు కూడా చెప్పుకొచ్చారు. ఈ ప్రకటనతో వెంటనే అప్రమత్తమైన జనసేన అధిష్టానం దీనిపై విచారణ జరిపి సత్యనారాయణ ప్రమేయం ఉన్నట్లు తేల్చారు.ఈ నేపథ్యంలో సత్యనారాయణను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు పార్టీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేస్తూ జనసేన అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. జనసేన నేత వేముల



అజయ్ కుమార్ పేరుతో సత్యనారాయణను సస్పెండ్ చేస్తున్నట్లు ఓ లేఖ విడుదల చేశారు. ' థియేటర్ల బంద్ వ్యవహారంలో మీ పాత్ర ఉన్నట్లు తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. అందువల్ల మిమ్మల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం. సభ్యత్వాన్ని కూడా రద్దు చేస్తున్నాం.ఈ వ్యవహారంలో మీ ప్రమేయం లేదని నిర్ధారించిన తర్వాత కీలక నిర్ణయం తీసుకుంటాం' అని లేఖలో పేర్కొన్నారు. ఇక ఈ వ్యవహారంలో సత్యనారాయణతో పాటు ఇంకెవరెవరి పాత్ర ఉంది అనేదానిపై ఆరా తీయనున్నారు. కాసేపటి క్రితమే ఈ వ్యవహారంలో జనసేన పార్టీ నేతలు ఉన్నా చర్యలు తప్పవంటూ పవన్ కళ్యాణ్ హెచ్చరించిన గంటలోనే అత్తి సత్యనారాయణ తొలగింపు ప్రకటన బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది.

## జూన్ 2న కవిత కొత్త పార్టీ ప్రకటిస్తారు

- రఘునందన్ రావు జోస్యం
- షర్మిల మాదిరి కవిత పాదయాత్ర చేస్తారన్న రఘునందన్ రావు
- దెయ్యాల మధ్య కవిత పదేళ్లు ఎలా ఉన్నారని ప్రశ్న
- తండ్రీకూతుళ్ల మధ్య మధ్యవర్తులు ఎందుకన్న రఘునందన్ రావు



3

## మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారు

- మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగింది
- కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయింది
- కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోంది
- బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్





### సిందూర రేఖ ఎంత ముఖ్యమో

## ప్రపంచానికి చాటాం

- ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది
- పహల్గాం ఉగ్రదాడి వెనుక ఎవరున్నా వారిని అంతమొందిస్తాం
- ముష్కరులు ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టే ప్రసక్తి లేదు
- దేశ సాయుధ బలగాలు, పౌరులు, సరిహద్దుల విషయంలో తాము ఎలాంటి రాజీ పడం



## కార్యకర్తలే నాకు స్ఫూర్తి : మంత్రి లోకేష్

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కడప :** ఎత్తిన జెండా దించకుండా, తెలుగుదేశం పార్టీకి కాపలాకాసిన ప్రతీ కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని మంత్రి లోకేష్ అన్నారు. కడపలో మహానాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి బలం, బలగమని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పదన్నారు. పసుపు జెండా దించకుండా పోరాడే కార్యకర్తలే తనకు స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. టీడీపీకి ప్రతిపక్షం కొత్త కాదని.. అధికారం కొత్తకాదన్నారు.అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే నిలబడ్డామని వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోనూ మార్పులు అవసరమన్నారు. తెలుగువారి ఆత్మగౌరవమే పార్టీ మూల సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు కుటుంబం పేరుతో 6 శాసనాలు తీసుకొచ్చామన్నారు మంత్రి లోకేష్. తెలుగు జాతి - విశ్వ ఖ్యాతి, పేదల సేవలో- సోషల్ రీఇంజినీరింగ్, స్త్రీ శక్తి, అన్నదాతకు అండగా, యువగళం, కార్యకర్తే అధినేత ఈ ఆరు శాసనాలు తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు.వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు చూశామన్నారు. గత వైసీపీ హయాంలో అసెంబ్లీ సాక్షిగా తల్లులను అవమానించారని మండిపడ్డారు. సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారన్నారు. సమాజంలో ఆడవాళ్లను చులకనగా మాట్లాడారని ఫైర్ అయ్యారు. గతంలో ఓ మహిళా మంత్రి తనకు చీర గాజులు పంపారని.. అవమానించిన వారి పరిస్థితి ఏమైంది.. అర్థమైందా రాజా అంటూ మంత్రి లోకేష్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# మహానాడు గ్యాలరీలో వరదయ్యపాలెం టీడీపీ నాయకులు.



**వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 27:**
కడపలో మే 27నుండి ప్రారంభమైన తెలు గుదేశం పార్టీ(టీడీపీ)మహానాడు 2025 కార్యక్రమం వైభవంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెంమండలం నుండి వచ్చిన టీడీపీనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని పార్టీపట్లతమ నిబద్ధతను ప్రదర్శించారు. వరదయ్య పాలెం మండలానికి చెందిన టీడీపీ నాయకులు పి యుగంధర్ రెడ్డి,నరసరాజు, సురేశ్ రెడ్డి, ఆడిపూడి సుదర్శనంరెడ్డి, రమేష్‌రెడ్డి, సంత వేలూరుబాబు రెడ్డి, సుధాకర్, అజిత్, కలతూరు సునీల్, ప్రసాద్ రెడ్డి ఇంకా మరి కొందరు మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారు పసుపు జెండాలతో, పార్టీ గుర్తులతో, ఉత్సాహభరితంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి సామూహిక హాజరు పార్టీకి బలాన్ని చాటింది. మహానాడు విశేషాలు **చంద్రబాబు నాయుడు రిజిస్ట్రేషన్:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో రిజిస్ట్రేషన్ చేయించుకో వడం ప్రత్యేకంగా చర్చకు వచ్చింది.ఇది పార్టీ లోపల సమానత్వాన్ని ప్రతిబింబి స్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం: మహానాడు ఆహ్వానం కోసం ఎన్టీఆర్ స్వరాన్నికృత్రిమ మేధస్సుద్వారా పునఃసృష్టించడం ద్వారా పార్టీ సాంకేతి కత పట్ల తన నిబద్ధతను చూపించింది. **వర్షాభావం ప్రభావం:** రాయలసీమలో ముందస్తు వర్షాలు మహానాడు ఏర్పాట్లపై ప్రభావం చూపుతున్నాయి.అయితే, పార్టీ నేతలు ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆహార ఏర్పాట్లు: కార్యక్రమానికి హాజరైన కార్య కర్తల కోసం ప్రత్యేకమైన వెజ్ నాన్‌వెజ్ వంటకాలతో భోజన ఏర్పాట్లు చేశారు. వరదయ్య పాలెం మండలానికి చెందిన టీడీపీ నాయకులు మహానాడులో పాల్గొనడం పార్టీకి బలాన్ని చాటింది. వీరి ఉత్సాహం, నిబద్ధత పార్టీ భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుంది.

## మహానాడుకు తరలి వెళ్లిన శాంతిపురం టిడిపి నేతలు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 27:**
కుప్పం నియోజకవర్గం కడపలో మంగళ వారం తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 2025 సం,మహానాడు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంనియోజకవర్గం శాంతిపురం మండ లంలోని 24 పంచాయతీల టిడిపి పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు నాయకులు, స్వచ్ఛందంగా టిడిపి మహానాడు కార్యక్రమానికిపసుపు జెండాలు,పసుపు చొక్కాలు ధరించి, ఐఖ్యమత్యంతో మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 6 గంటలకు చేరుకుని పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి, జాతీయ టిడిపి అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని అనే నినాదంతో కడపలో జరుగుతున్న మహానాడుకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, మాజీవైస్ ఎంపీపీ నందిగం ఉదయ్ కుమార్ నాయుడు, కడ కమిటీ డైరెక్టర్ సుగుణమ్మ ,గుంజర్లపల్లి సర్పంచ్ జనీ, పివి నాగరాజు, ఆర్ఎస్ మనీ ఈ రమేష్, ఐ టిడిపి కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడు రాజేంద్ర, కెనమాకులపల్లి టిడిపి సర్పంచ్ అభ్యర్థి ఎన్ శివకుమార్, సింగిరి శ్రీను, ఈడుగ శంకర్, తెలుగుదేశంనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 27:**
అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీ కార్మికులకు ఈవో గురు మోహన్ సర్పంచ్ హబీబ్ బాషా బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లెల శ్రీనాథ్ రెడ్డి, విక్టరీ వెంకట రమణారెడ్డి మల్లికార్జున్ రెడ్డి అబిద్ కాలేశా వెంకటరమణ పరమేశ తదితరులు పాల్గొన్నారు.

## రమాబాయి కృషి మరువలేనిది

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 27:**



అన్నమయ్య జిల్లా పీలేరు బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితంలోకాని ఆయన చేసిన పోరాటంలో కాని రమాబాయి అంబేద్కర్ కృషి మరువలేనిదని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ అన్నారు. నేడు స్థానిక మాలమహా నాడు కార్యాలయంలో మండల యువ జన అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ 90వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా మాలమహా నాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, సీపీఐ నాయకులు తప్పాయి వెంకటేష్ మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తనత్యాగాల పునాదుల మీద బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఒక మేరు పర్వతంగా నిలబెట్టిందని డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ ఒక్కో మెట్టు వెనుక రమాబాయి పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయాలు ఎన్నో ఉన్నా యని వారు అన్నారు అంబేద్కర్‌కి ఎల్లవేళల తోడు ఉంటూ ఎన్నో కష్టాలను అనుభవిస్తూ జీవితం సాగించడం అంటే రమాబాయి ఆత్మస్థైర్యం మనకు అర్థం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి.నాయకులు కాయితి రవి, మాలమహానాడు మండల కార్యదర్శి మద్దెల బాల గంగాధర్,కార్యవర్గసభ్యులు తుమ్మల రవిచంద్ర, రమేష్,రెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో పాల్గొన్న టిడిపి నాయకులు



**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 27:**
మంగళవారంరోజు కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు చాణక్య ప్రతాప్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్, చిత్తూరు పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షులు పూర్ణ చంద్ర నాయుడు, యువ నాయకులు సతీష్ నాయుడు, రాజాజీ, మారేపల్లి బూత్ కన్వీనర్ మురళీ, బొమ్మయపల్లి బూత్ కన్వీనర్ పవన్ కుమార్. వెదురు కుప్పం మండలానికి చెందిన మోహన్ మురళి, మాజీ మండలపార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి డీలర్లు పాలాభిషేకం



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 27:**
ఎస్ఆర్ పురం తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి రేషన్ డీలర్లు అందరూ పాలాభిషేకం నిర్వహించారు ఎండియు వాహనం రద్దు పై డీలర్ల సంఘాల అధ్యక్షుడు జయరాం నాయుడు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షుడు జయరాం నాయుడు మాట్లాడుతూ ఎండియు వాహనం వల్ల రేషన్ డీలర్లు ఎంతో నష్టాలు అనుభవించారు డీలర్ల కష్టాలను గుర్తించి ఎండియు వాహనాన్ని రద్దు చేయడంతో డీలర్లు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు జయంతి, లక్ష్మీ, రామకృష్ణ, వెంకటేష్, డీలర్ల అందరూ పాల్గొన్నారు.

## పోలిట్బ్యూరో సభ్యులు వర్ల రామయ్యను మర్యాద పూర్వకంగా కలసిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 27:**
27వ తేదీ మంగళవారం కడప జిల్లాలో జరుగుతున్న మన తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ సందర్భంగా పోలిట్బ్యూరో సభ్యులు వర్లరామయ్యని ఆయన వసతి గృహంలో కలిసిన రాష్ట్ర నేతలు. వీరిలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.బి సుధాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డితో కలిసి

## మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి పులిచెర్ల నేతలు



**కల్లూరు, చిత్తూర్ ఎక్స్‌ప్రెస్, మే 27:**
పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం కల్లూరుకు చెందిన టిడిపి నేతలు పుంగనూరు ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డితో కలిసి కడపలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 2025 సం.,మహానాడు కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, స్వచ్ఛందంగా టిడిపి మహానాడు కార్యక్రమానికి పసుపు జెండాలు, పసుపు చొక్కాలు ధరించి, ఐఖ్యమత్యంతో కలిసికట్టుగా వెళ్లారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి , జాతీయ టిడిపి అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలని యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని అనే నినాదంతో కడపలో జరుగుతున్న మహానాడుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మురళి నాయుడు, కరుణాకర్ నాయుడు, అబ్బాస్, గోపి నాయుడు, గోపి,కార్యకర్తలు పెద్ద ఎత్తునఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కడప మహానాడుకు తరలిన వీకోట తెలుగు తమ్ముళ్లు

**వీకోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 27:**



కడప నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి వీకోట మండలం నుండి తెలుగు తమ్ముళ్లు మరియు తెదేపా కుటుంబ సభ్యులు భారీ ఎత్తున తరలి వెళ్లడమైనది. ఈ మహోత్తర కార్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు భవిష్యత్తు దిశ నిర్దేశకుడు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా వీకోట మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు వెళ్లి మహానాడు కార్యక్రమంలో పాల్గొనడం అయినది.

# యోగ తోనే ఆరోగ్యవంతమైన జీవితం

## ఇంచార్జ్ సిడిపిఓ మల్లీశ్వరి



**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 27:**
యోగ తోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని ఇన్చార్జి సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు కోటపల్లి రోడ్డు అంగన్వాడీ కేంద్ర పరిధిలో సోమవారం ఈ” యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సిడిపివో మాట్లాడుతూ తమ కర్తవ్యాన్ని,విధి నిర్వహణలో అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రతిఒక్కరూ ఈ యోగా చేయడం వల్ల అత్యంత సమర్థవం తమైనమార్గం ఏర్పడుతుందన్నారు. క్రమంగా యోగా చేయడంవల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చునని అన్నారు. అనంతరం ఎంఎల్ హెచ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సూచి శుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మనం నివసించే ప్రాంతం తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అమృత కుమారి, ధనలక్ష్మి, శారద, శ్యామల, ఏ.ఎన్.ఎం షబానా, ఆశా కార్యకర్త మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## వన్ సైడ్ పార్కింగ్ పై అవగాహన కల్పించిన రేణిగుంట సీఐ జయచంద్ర.



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్**
రేణిగుంట పట్టణంలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు అమలు చేయనున్న ట్రాఫిక్ వన్ సైడ్ పార్కింగ్ మరియు ట్రాఫిక్ నిబంధనల విషయాలపై అన్ని దుకాణ యజమానులకు సీఐ జయచంద్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయచంద్ర అవగాహన కార్యక్రమం పై మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కరించడంలో ప్రజలు కూడా తమ వంతు బాధ్యత వహించాలని పోలీసులు తీసుకునే విధి విధానాలకు సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## యోగాంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి.

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, చిత్తూరు ఎక్స్ ప్రెస్**




భారతీయుల సనాతన సంపద అయిన యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారిలు జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక కృష్ణాపురం ఠాణా నుండి నాలుగుకాళ్ల మండపం వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలని అన్నారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖప ట్నంలో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన,ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొంచామని అన్నారు. ఈ నెల 21 న మహిళా వర్సిటీలో యోగా దినోత్సవాన్ని ప్రారంభించామని, అప్పటి నుండి ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని అన్నారు.ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహన వచ్చేలా రానున్న 25 రోజుల్లో మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత,విశిష్టత కలిగిన 5 ప్రదేశాల్లో తిరుమల,శ్రీహరి కోట,చంద్రగిరి కోట, శ్రీకాళహస్తి, ఎస్.వి జూపార్క్‌లలో యోగాపై పలు అవగాన కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ నెల మే 29న ఎస్.వి జూ పార్క్‌లో మొదలు జూన్ 19 వరకు ఈ 5 ప్రదేశాలలో వాటి యొక్క ప్రాముఖ్యతను పెంపొందించేలా మరియు 1000 మందితో కూడిన యోగా శిక్షణ నిర్వహించి అవగాహన కల్పిస్తామని అన్నారు.దీంతో పాటు రాష్ట్ర స్థాయి కార్యక్రమం జూన్ 15 న 5000 మందితో తిరుమలలో నిర్వహించనున్నామని తెలిపారు.ప్రతి మండలానికి నలుగురు మాస్టర్ ట్రైనర్ లను ఏర్పాటు చేశామని వారు ఒక్కొక్కరు 200 మందికి ట్రైనింగ్ ఇచ్చి ప్రతి మండలంలో,గ్రామంలోని ప్రతి పౌరుడికి యోగా పై అవగాహన కలిగేలా చూస్తున్నామని.సుమారు జిల్లాలో 10 లక్షల మంది యోగాలో ప్రావీణ్యం పొందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.జూన్ 21న విశాఖపట్నంలో సుమారు ఐదు లక్షల మంది తో యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. మునిసిపల్, మండల, గ్రామ స్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ యోగాంధ్ర యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలిపి అందరికీ యోగా పట్ల అవగాహన కల్పించేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. నెల రోజుల పాటు పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఇందిరా మైదానం, వినాయక సాగర్‌లో ప్రతి రోజు ఉదయం శిక్షకులచే యోగా చేస్తున్నారని ప్రజలు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Cell: 9440352030 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# టీపీసీసీలో సామాజిక న్యాయం సాధ్యమా?



**హైదరాబాద్ :** తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది. ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రతీ వేదికపైన "జిత్నీ ఆబాదీ, ఉత్నా హక్" (ఎంత జనాభా ఉంటే అంత హక్కు) కల్పించాలని ఆ పార్టీ అగ్రనేత , లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ ప్రవచిస్తున్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సర్కార్ తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కుల గణన విషయంలో రాకెట్ వేగంతో పని చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపంది. తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్ చేసింది. ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది. అయితే ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరో సాహసోపేతమైన నిర్ణయానికి సిద్ధమవుతుందా లేదా అన్న చర్చ సాగుతోంది. టీపీసీసీ కమిటీల నియామకంలో కుల గణనకు అనుగుణంగా కమిటీల కూర్పు ఉంటుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఉన్నారు. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్ చార్జ్ కేసీ వేణుగోపాల్ తో పీసీసీ కమిటీల కూర్పు, మంత్రి వర్గ విస్తరణపై చర్చలు జరుపుతున్నారు. అయితే ఇప్పుడు ఆ కమిటీలు రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు జనభా ప్రాతిపదికన ఉంటుందా , రాష్ట్రంలో కుల గణనకు అనుగుణంగా సామాజిక వర్గాల నేతలకు న్యాయం చేస్తారా లేదా అన్నదే ఇప్పుడు ముందున్న ప్రశ్నతెలంగాణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు అనేది అప్పటి పరిస్థితులను బట్టి, ఆశావాహులను బట్టి, పార్టీలో అసంతృప్త నేతలను సంతృప్తి పరచాల్సి ఉంటుంది , ఈ కారణాలను బట్టి టీపీసీసీ స్వరూపం తరచూ మారుతూ ఉంటుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు - ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రసిడెండ్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు - పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ నియమిస్తుంది. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు - టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు. దాదాపు 10 నుండి 20 మంది వరకు పార్టీ ఉపాధ్యక్షులుగా ఉండే అవకాశం ఉంది. సందర్భానుసారంగా ఈ సంఖ్య మారే అవకాశం ఉంది.పార్టీ జనరల్ సెక్రటరీస్ లేదా ప్రధాన కార్యదర్శులు - పార్టీలో మరో కీలకమైన పదవి ప్రధాన కార్యదర్శి పదవి. వీరు పార్టీలోని అంతర్గత, సంస్థాగత వ్యవహాలను చూస్తారు. ప్రతీ జిల్లా నుంచి ఇద్దరు ప్రధాన కార్యదర్శుల ఉండే అవకాశం ఉంది. ఆ జిల్లాను సమన్వయం చేయడానికి . ఇక హైదరాబాద్, రంగా రెడ్డి నుండి ఎక్కు మంది ప్రధాన కార్యదర్శులు ఉండే అవకాశం ఉంది. దాదాపు 80 మంది ప్రధాన కార్యదర్శులుగా ఉండే అవకాశం ఉంది. పార్టీ సెక్రటరీస్ లేదా కార్యదర్శులు - పార్టీ ఇచ్చే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో వీరు కీలకంగా పని చేస్తారు. క్షేత్ర స్థాయిలో అటు ప్రజలు, ఇటు పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేస్తారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను వీరు అమలు చేస్తారు. దాదాపు 40 మందిని ఈ పదవుల్లో నియమించే అవకాశం ఉందిపార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్ లేదా పార్టీ అధికార ప్రతినిధులు - వీరు పార్టీ తీసుకున్న నిర్ణయాలను, పార్టీ కార్యక్రమాలను, ఆయా అంశాలపై పార్టీ తీసుకునే స్టాండ్ ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. వీరు దాదాపు ఐదు నుండి పది మంది ఉండే అవకాశం ఉందిపార్టీ క్యాంపెయిన్ కమిటీ లేదా ప్రచార కమిటీ - ఈ కమిటీ పార్టీ కి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను రూపొందించడం, వాటిని అమలు చేయడం ప్రధాన విధి. ఇది ఎన్నికల అవసరాలను బట్టి ప్రచార కమిటీ సభ్యుల సంఖ్య మారుతూ ఉంటుంది.డిసిప్లినరీ యాక్షన్ కమిటీ లేదా క్రమ శిక్షణ కమిటీ - ఇది పార్టీ సభ్యులు, పార్టీ నియమాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఆ సభ్యులను విచారిస్తుంది. తప్పని తెలితే తీసుకోవాల్సిన క్రమ శిక్షణ చర్యలను పార్టీ అధ్యక్షునికి సిఫారసు చేస్తుంది. ఇందులో పార్టీలోని సీనియర్లను నియమిస్తారు. దాదాపు 7గురి వరకు అవకాశం కల్పించ వచ్చు.ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ రూపొందించిన దేశ వ్యాప్త కార్యక్రమాలు లేదా ప్రచార కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేసేలా చూస్తుంది. ఏఐసీసీ చేసే సూచనలను, ఆదేశాలను పార్టీలోను, రాష్ట్రంలో పార్టీ తరపున అమలు చేసే కమిటీ. ఏఐసీసీకి, రాష్ట్ర పార్టీకి మధ్య అనుసంధాన కర్తగా ఈ కమిటీ పని చేస్తుంది.రాజకీయ వ్యవహారాల కమిటీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ ) - ఈ కమిటీలో పార్టీ సీనియర్ నేతలు సభ్యులుగా ఉంటారు. వీరు పార్టీకి సంబంధించి రాష్ట్రంలో తీసుకోవాల్సిన రాజకీయ నిర్ణయాలను ఈ కమిటీ తీసుకుంటుంది. అవసరమైన సలహాలు సూచనలను పార్టీకి అందిస్తుంది. ఈ కమిటీలతో పాటు చేరికల కమిటీ, ఎన్నికల సమయంలో పార్టీ మ్యానిఫెస్టో తయారు చేసే కమిటీల వంటి?వి ఉంటాయి. ఇక క్షేత్ర స్థాయిలో జిల్లా కమిటీలు, బ్లాక్, మండల, గ్రామ కమిటీలు ఉంటాయి. కార్మిక, రైతు, విద్యార్థి , యువత, మహిళ, మైనార్టీ వంటి అనుబంధ కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల కూర్పు పార్టీ సీనియారిటీ, వారి పని తీరు, కుల సమీకరణలను బట్టి జరుగుతుంది.

# ఆధార్ ఈ-సిగ్నేచర్ సిస్టమ్




**నల్గొండా:** తెలంగాణలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా మరో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్-ఈ సంతకం విధానం అమలు చేయనుంది. తొలుత ఆర్మూర్, కూసుమంచి కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం అమలు కానుంది.అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం విధానాన్ని కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశివంచారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు సచివాలయంలోని తన కార్యాలయంలో.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి.. స్లాట్ బుకింగ్ విధానం, పనిభారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్‌తోపాటు.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా.. ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని వెల్లడించారురాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో.. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పొంగులేటి అధికారులకు సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్‌ఆర్‌వోలను నియమించారు. అవినీతి లేకుండా.. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ.. ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలని శ్రీనివాస రెడ్డి సూచించారురిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం.. స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి.. 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు.

# ఇక మంచిర్యాలకు పరుగులు..

**అదిలాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి (హెచ్‌కేఆర్ రోడ్డు), లేదా రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నూతన రహదారికి సంబంధించి మూడు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో ఒక ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదం లభించింది.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న 207 కిలోమీటర్ల నాలుగు వరుసల రాజీవ్ రహదారి ప్రైవేటు కాంట్రాక్టర్ ఆధీనంలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2010లో పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో ఈ రోడ్డు నిర్మాణం, నిర్వహణ కోసం ఒక సంస్థకు 25 ఏళ్ల కాలానికి (2036 ఫిబ్రవరి 14 వరకు) అప్పగించారు. ఈ సంస్థ టోల్ వసూలు, రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుంది. అయితే.. కాలక్రమేణా వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో.. ఈ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య అధికమైంది.ముఖ్యంగా జూబ్లీ బస్ స్టాండ్ నుంచి శామీర్‌పేట వరకు.. ఆ తర్వాత మంచిర్యాల వరకు ప్రయాణం కష్టతరంగా మారింది. అంతేకాకుండా.. ఈ రోడ్డులో ఉన్న మలుపుల కారణంగా ప్రమాదాలు కూడా ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత రోడ్డుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. ఎన్‌హెచ్‌ఏఐ, ఆర్‌అండ్‌బీ అధికారులు మూడు ప్రతిపాదనలను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో వివరించారు. ఈ ప్రతిపాదనల్లో మూడో ప్రతిపాదనకు సీఎం సూత్రప్రాయ ఆమోదం తెలిపారు.మొదటి ప్రతిపాదనల్లో.. ప్రస్తుత రోడ్డుకు ఎడమవైపున 188 కిలోమీటర్ల దూరంతో ఉండే ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై తుర్కపల్లి, వర్గల్, దుబ్బాక, హరిదాసనగర్, కోనాయిపల్లి, దాతోజీపేట, అంతర్గాం మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్-63కి అనుసంధానమవుతుంది. ఈ మార్గంలో శామీర్‌పేట చెరువు, అప్పర్ మానేరు డ్యామ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణం చేపట్టాల్సి ఉన్నందున నిర్మాణ వ్యయం రూ. 4,700 కోట్లు అవుతుందని అంచనా.ప్రతిపాదనల్లో.. ఇది శామీర్‌పేట నుంచే ప్రారంభమై నారాయణపూర్, ఎర్రవల్లి, తిమ్మాపూర్, కొమురవెల్లి, అంకుశాపూర్, నగునూర్, బస్వాపూర్, నవాబ్‌పేట, చిగురుమామిడి, తడికాల, మానేరు రివర్ క్రాసింగ్, కొలనూర్, వెన్నంపల్లి, ఏదులాపురం, లక్కారం నుంచి పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్-63కి కలుపుతారు. గ్రీన్‌ఫీల్డ్ విధానంలో 160 కి.మీ., జాతీయ రహదారుల అనుసంధానంగా మరో 46 కి.మీ. నిర్మాణం ఉంటుంది. ఈ మార్గంలో కొంతమేర అటవీ భూమి కావాల్సి ఉండగా, నిర్మాణానికి రూ. 4,000 కోట్లు అవసరమని పేర్కొన్నారు. మూడో ప్రతిపాదనలో.. ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై నారాయణపూర్, కొమురవెల్లి దగ్గర ఎన్‌హెచ్-365బీ వరకు ఆప్షన్-2లో ఉన్న విధంగానే ఉంటుంది. ఆ తర్వాత చేర్యాల దగ్గరి నుంచి భైరాన్‌పల్లి, కన్నారం, ముల్కనూర్, ఎల్కతుర్తి, కమలాపూర్, మర్రిపల్లిగూడెం, టేకుమట్ల.. ఆ తర్వాత మానేరు డ్యామ్ క్రాస్ అయి ముత్తారం, పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాలకు దగ్గర్లోని ఎన్‌హెచ్-63కి కలుపుతారు.దీని నిర్మాణానికి రూ. 3,000 కోట్ల నిధులు కావాల్సి ఉంటుందని అంచనా. ఈ మూడు ఆప్షన్లలో ఇదే ఉత్తమంగా ఉందని అధికారులు పేర్కొనడంతో సీఎం దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారు. మంచిర్యాల వరకు నిర్మించబోయే ఈ రోడ్డును భవిష్యత్తులో నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు పలు భాగాలుగా నిర్మితమవుతున్న జాతీయ రహదారికి అనుసంధానం చేయనున్నారు. ఇది తెలంగాణతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య రవాణాను మెరుగుపరుస్తుంది..

## ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ఒకటి లేదా రెండు నెలల కోటాను పంపిణీ చేసేందుకు మెకానిజం ఉండగా మూడు నెలల కోటా ఒకేసారి పంపిణీ చేయాలంటే మాత్రమే పలు సమస్యలను అధిగమించాల్సి ఉంది. కోటా నిల్వకు సరిపడా గోదాములను సమకూర్చుకోవాల్సి ఉంది. ఇదే సమయంలో గ్రామాల్లో డీలర్ల దగ్గర కూడా మూడు నెలల కోటా ఒకే సారి నిల్వ చేయటానికి సరపడా స్థలాలు లేకపోవటం కూడా సమస్య కానుంది. అయితే ఇతర జిల్లాల నుంచి వచ్చిన బియ్యం వచ్చినట్టు గ్రామాలకు చేరవేయటం ద్వారా గోదాముల కొరతను అధిగమించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటిలాగే నెలలో 15రోజులు కాకుండా నెల మొత్తం బియ్యం పంపిణీ చేసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**హైదరాబాద్ :** జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి అని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలని సూచించారు. 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూన్ 2వ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనా చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాలలో జాతీయ పతాకంతో పాటు గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని అన్నారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని కేటీఆర్ స్పష్టం చేశారు.

## జూన్ 2న కవిత కొత్త పార్టీ ప్రకటిస్తారు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ లేఖపై ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తుండగా, తాజాగా మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. జూన్ 2వ తేదీన ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీని ప్రకటించబోతున్నారని రఘునందన్ రావు జోస్యం చెప్పారు. ఆ తర్వాత ఆమె తెలంగాణ వ్యాప్తంగా వైఎస్ షర్మిల మాదిరి పాదయాత్ర కూడా చేపడతారని ఆయన వ్యాఖ్యానించారు. "కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారు. మరి ఇప్పుడు ఆయనే దెయ్యం ఎలా అయ్యారు?" అంటూ రఘునందన్ రావు సందేహం వ్యక్తం చేశారు. "అలాంటి దెయ్యాల మధ్య పదేళ్ల పాటు రాజకీయం ఎందుకు చేసినట్లు?" అంటూ కవితను ఉద్దేశించి ఆయన చురకలంటించారు. కవిత వద్దకు కేసీఆర్ మధ్యవర్తులను పంపించారని... తండ్రీకూతుళ్ల మధ్య మధ్యవర్తులు ఎందుకని ప్రశ్నించారు.

## మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారు..



మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్: మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమీలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని తెలిపారు లక్ష్మణ్. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని.. ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందని అన్నారు లక్ష్మణ్. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ నోటీసులకు సమాధానం ఇస్తారని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో చేయలేనిది మోదీ 11 ఏళ్లలో చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో దేశం అగ్రస్థానంలో ఉందని లక్ష్మణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రూ. 50లక్షల కోట్లలో.. కేవలం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ. 11లక్షల కోట్లను మోదీ కేటాయించారని లక్ష్మణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో దేశం వందశాతం అభివృద్ధి చెందితే కాంగ్రెస్ హయాంలో 50శాతం కూడా అభివృద్ధి చెందలేదని విమర్శించారు. మోదీ హయాంలో 7.4శాతం జీడీపీ వృద్ధి చెందిందని గుర్తుచేశారు. అతి త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా భారతదేశం అవతరించపోతుందని ఉద్గాటించారు. ఇప్పటికైనా మల్లికార్జునఖర్గే ఆలోచించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు.

# బిజినెస్

## టైర్లపై ఉన్న అక్షరాల్లో ఇంత అర్థం ఉంటుందా?



ఇటీవల కాలంలో వాహనాలు వాడే వారి సంఖ్య బాగా పెరిగింది. ముఖ్యంగా తగ్గుతున్న ప్రజా రవాణా సౌకర్యాల నేపథ్యంలో ప్రతి ఇంటికి ఓ ద్విచక్ర వాహనం అనేది తప్పనిసరి అయ్యింది. ఈ నేపథ్యంలో వాహన వినియోగానికి అనుగుణంగా టైర్లను మార్చాల్సి వస్తుంది. అయితే మీరు టైరు కొనుగోలు చేసినప్పుడు ఎప్పుడైనా దానిపై ఉన్న కోడ్స్ చూశారా? వాహనం టైర్ మార్చేటప్పుడు దానిపై రాసిన ఆల్ఫాన్యూమరిక్ కోడ్‌ను మీరు ఎప్పుడైనా గమనించారా? కంపెనీలు టైర్లపై ఈ కోడ్‌ను ఎందుకు రాస్తాయి? దీని ద్వారా డ్రైవర్లకు ఏదైనా హెచ్చరిక ఉంటుందా? లేదా దీనికి వేరే అర్థం ఉందా? ఈ కోడ్స్ ద్వారా కంపెనీ పేరు, లోగో కాకుండా టైర్ గురించి కొన్ని ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు. ఈ ఆల్ఫాన్యూమరిక్ కోడ్ ద్వారా టైర్ వెడల్పు, టైర్ నిర్మాణ రకం, బరువు, సామర్థ్యం మొదలైన వాటి గురించి తెలుసుకోవచ్చు. వాటిని ఎలా తెలుసుకోవాలో? ఓ సారి చూద్దాం. ఓ ప్రముఖ కంపెనీకు సంబంధించిన టైర్స్‌లో 195/65ఆర్15కు సంబంధించిన ఆల్ఫాన్యూమరిక్ కోడ్ ముద్రించి ఉంది. ఈ కోడ్‌లోని మొదటి మూడు అంకెలు టైర్ వెడల్పును సూచిస్తాయి. ఉదాహరణకు ఈ టైర్ వెడల్పు 195 మిల్లీమీటర్లు. ఎక్కువ ఇంజిన్ డిస్‌ప్లేస్‌మెంట్ ఉన్న కార్లు వెడల్పు టైర్లను ఉపయోగిస్తాయి. మెరుగైన రీతిలో శక్తిని బదిలీ చేయడానికి రోడ్డుపై మంచి పట్టు అవసరం. 3000 సీసీ లేదా అంతకంటే ఎక్కువ ఇంజిన్ ఉన్న వాహనాలకు సాధారణంగా వెడల్పు టైర్లు ఉంటాయి.

## మార్కెట్లకు తొలకరి పులకరింత



రుతుపవనాలు అంచనాల కన్నా ముందుగా ప్రవేశించిన ఉత్సాహంలో స్టాక్ మార్కెట్ సూచీలు వారం రోజుల గరిష్ఠ స్థాయికి దూసుకుపోయాయి. కేంద్రానికి ఆర్‌బీఐ రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్ పంచడం, భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని నీతి ఆయోగ్ ప్రకటించడం, ఈయూపై 50 శాతం సుంకాల అమలును ట్రంప్ జూలై 9కి వాయిదా వేయడం ట్రేడింగ్ సెంటిమెంట్‌ను మెరుగుపరి చాయి. మదుపరులు ఆటో, ఐటీ షేర్లలో కొనుగోళ్లు పెంచడంతో సెన్సెక్స్ 455.37 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద ముగిసింది. ఒకదశలో సూచీ 771 పాయింట్లకు పైగా ఎగిసి 82,492 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,001.15 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ దాదాపు రూ.3 లక్షల కోట్లు పెరిగి రూ.444.79 లక్షల కోట్లకు చేరింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి రూ.85.10 వద్ద ముగిసింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.550 పెరిగి రూ.99,300కు చేరగా.. కిలో వెండి రూ.1,170 పెరుగుదలతో రూ.1,00,370కి ఎగబాకింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ ఒకదశలో 25 డాలర్లు పెరిగి 3,332 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. ఆన్‌లైన్ స్టాక్ బ్రోకింగ్ ప్లాట్‌ఫామ్ 'గ్రో' మాతృసంస్థ బిలియన్‌బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ తొలి పబ్లిక్ ఆఫరింగ్‌కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు(డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓ ద్వారా కంపెనీ 70-100 కోట్ల డాలర్ల (రూ.5,950-8,500 కోట్లు) స్థాయిలో నిధులు సమీకరించే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల సమాచారం.

## ఆ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు బంపర్ ఆఫర్..

# ఏకంగా 40 శాతం జీతాల పెంపు?

భారతదేశంలో జనాభాకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వివిధ ప్రభుత్వ సంస్థల్లో పని చేసే వారు కూడా అధికంగా ఉంటారు. ఈ నేపథ్యంలో ఇంత మంది ఉద్యోగుల జీతాల పెంపు విషయంలో కేంద్రం ఆచితూచి అడుగులు వేస్తూ ఉంటుంది. జీతాల పెంపును నిర్ణయించడానికి వేతన సంఘం వేస్తూ వారి సూచనలకు అనుగుణంగా జీతాలు పెంచుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు ఎనిమిదో వేతన సంఘ సిఫారసుల కోసం వేచి చూస్తున్నారు. ఆ సిఫారసుల మేరకు జీతాల పెంపు ఉంటుందని ఆశపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులు వారి జీతాలు, పెన్షన్లు భత్యాలను సవరించడానికి జనవరి 2024లో అధికారికంగా ప్రకటించిన 8వ వేతన సంఘం త్వరలో ఏర్పాటు చేస్తారు. భావిస్తున్నారు. వేతన కమిషన్లు దాదాపు ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జీతాలను సవరించాయి. ఆరో వేతన కమిషన్ (2006), ఏడో వేతన కమిషన్ (2016) మూల వేతనంతో భత్యాలలో గణనీయమైన పెరుగుదలను తీసుకువచ్చాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస ప్రాథమిక జీతం ఆరో సీపీసీ కింద రూ. 2,750 నుంచి 7,000కి, ఏడో సీపీసీ కింద రూ. 7,000 నుంచి రూ. 18,000కి పెంచారు. ఈ నేపథ్యంలో వారు ఎనిమిదో వేతన సంఘం ద్వారా వారి జీతం ఎంత పెరుగుతుంది? అనే లెక్కలు వేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త వేతన సంఘం అమలు చేసినప్పుడు సవరించిన మూల వేతనాన్ని లెక్కించడానికి ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను ఉపయోగిస్తారు. ఇది పాత వేతనం నుంచి కొత్త వేతన వ్యవస్థకు మారే సమయంలో ఏకరీతి



జీతాల పెంపును నిర్ధారిస్తుంది. కొత్త బేసిక్ పే = పాత బేసిక్ పే ఐ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్. ఏడో వేతన సంఘం ప్రకారం ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా నిర్ణయించారు. ఉదాహరణకు ఆరో సీపీసీ ప్రకారం ఒక ఉద్యోగి మూల వేతనం రూ. 10,000 అయితే వారి సవరించిన వేతనం రూ. 10,000 ఐ 2.57 అంటే రూ. 25,700కు చేరింది. అనేక నివేదికల ప్రకారం ఎనిమిదో వేతన సంఘంలో ఫిట్‌మెంట్ కారకం 1.96 కావచ్చని అంచాన వేస్తున్నారు. 2016లో ప్రవేశపెట్టిన ఏడో వేతన సంఘం పాత గ్రేడ్-పే వ్యవస్థను పే మ్యాట్రిక్స్ అనే కొత్త నిర్మాణంతో భర్తీ చేసింది. ఈ వ్యవస్థ లెవెల్-1 నుంచి లెవెల్- 8 వరకు ఉద్యోగ స్థానాల ఆధారంగా జీతాలను వర్గీకరిస్తుంది.

# యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డుదారులకు అలెర్ట్

బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డులను వాడే వారి సంఖ్య బాగా పెరిగింది. ముఖ్యంగా వివిధ బ్యాంకులు కస్టమర్లను ఆకట్టుకునేందుకు అనేక రివార్డులతో క్రెడిట్ కార్డులను జారీ చేస్తున్నాయి. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు యాక్సిస్ బ్యాంకు వివిధ కార్డులను కస్టమర్లకు జారీ చేస్తుంది. అయితే ఈ కార్డులపై వచ్చే రివార్డుల నిబంధనలను ఇటీవల సవరించింది. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన యాక్సిస్ బ్యాంక్ తన క్రెడిట్ కార్డుల ప్రయోజనాలు, నిబంధనలు, షరతులకు సవరణలను ఇటీవల ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు జూన్ 20, 2025 నుంచి అక్టోబర్ 2025 మధ్య అమలులోకి వస్తాయి. ఈ మార్పులు క్రెడిట్ కార్డు హోల్డర్లకు సానుకూల, ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. కొన్ని కార్డులు డౌన్‌గ్రేడ్‌లను ఎదుర్కొంటుండగా మరికొన్ని మెరుగైన ప్రయోజనాలను అందిస్తున్నాయి. ముఖ్యంగా అధికంగా వాడే మాగ్నస్ ఫర్ బర్గండి, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రసిద్ధ క్రెడిట్ కార్డులు గణనీయమైన డౌన్‌గ్రేడ్‌లను బ్యాంకు ప్రకటించింది. అయితే సెలెక్ట్, ప్రివిలేజ్ వంటి కార్డులు దాని కస్టమర్లకు మెరుగైన ప్రయోజనాలను అందిస్తున్నారు. జూన్ 20 నుంచి అమలులోకి వచ్చే విధంగా మాగ్నస్/మాగ్నస్ ఫర్ బర్గండి క్రెడిట్ కార్డ్ రివార్డులను అప్ డేట్ చేశారు. ఇకపై కార్డ్ హోల్డర్లు నెలకు రూ. 1.5 లక్షల వరకు ఖర్చు చేసే ప్రతి రూ. 200 కు 12 ఎడ్జ్ రివార్డు పాయింట్లను అందిస్తున్నారు. ఈ మొత్తాన్ని దాటి క్రెడిట్ పరిమితిని చేరుకునే వరకు రేటు రూ. 1.5 లక్షలతో కలిపి రూ. 200కు 35 పాయింట్లకు పెరుగుతుంది. ఆ తర్వాత అది రూ. 200 కు 12 పాయింట్లకు తిరిగి వస్తుంది. ఇకపై కస్టమర్‌లు ఇప్పుడు వారి వ్యక్తిగత క్రెడిట్ పరిమితి వరకు మాత్రమే వేగవంతమైన ప్రయోజనాలను పొందుతారు. ఈ పరిమితిని దాటి రివార్డులు బేస్ రేటు వరకు మాత్రమే వర్తిస్తాయి. వ్యక్తిగతం కాని లేదా వాణిజ్య ఉపయోగం కోసం నెలవారీ క్రెడిట్ పరిమితులను



ముగించే కస్టమర్‌లు ఈ సదుపాయాలను దుర్వినియోగం చేయకుండా నిరోధించడం ఈ మార్పులు చేశామని యాక్సిస్ బ్యాంక్ ప్రకటించింది.

# వెస్టిండీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన ఇంగ్లండ్

మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా క్రికెట్ జట్టు వెస్టిండీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. ఈ సిరీస్‌లో భాగంగా నిన్న (మే 26) జరిగిన మూడో టీ20లో ఇంగ్లండ్ 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేయగా.. విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 127 పరుగులు మాత్రమే చేయగలిగింది.

**రాణించిన హీథర్ నైట్**

స్టార్ మిడిలార్డర్ బ్యాటర్ హీథర్ నైట్ అజేయ అర్ధ సెంచరీతో (66) రాణించడంతో ఇంగ్లండ్ ఓ మోస్తరు స్కోర్ చేయగలిగింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో నాట్ సీవర్ బ్రంట్ 37, ఆమీ జోన్స్ 22,అలైస్ క్యాప్సీ 4, సోఫియా డంక్లీ 3, ఎమ్ ఆర్లాట్ 2 (నాటౌట్) పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో హేలీ మాథ్యూస్ 3, జైదా జేమ్స్, క్లాక్స్టన్ తలో వికెట్ పడగొట్టారు.

**హేలీ పోరాటం వృధా**

145 పరుగుల ఓ మోస్తరు లక్ష్య ఛేదనలో విండీస్ తడబడింది. ఆ జట్టు కెప్టెన్ హేలీ మాథ్యూస్ (71) ఒంటరిపోరాటం? చేసినా గెలవలేకపోయింది. విండీస్ ఇన్నింగ్స్‌లో మాథ్యూస్‌తో పాటు గ్రిమ్మండ్ (15), గజ్నబి (14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లు లారెన్ బెల్, ఆర్లాట్, చార్లోట్ డీన్, లిన్సే స్మిత్ తలో రెండు వికెట్లు పడగొట్టి విండీస్‌ను కట్టడి చేశారు.



30 నుంచి ప్రారంభం?

కాగా, మూడు టీ20లు, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం విండీస్ జట్టు ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది. టీ20 సిరీస్ నిన్నటితో ముగియగా.. మే 30 (డెర్బీ), జూన్ 4 (లీసెస్టర్), 7 తేదీల్లో (టాంటన్) మూడు వన్డేలు జరుగనున్నాయి.

# ఐపీఎల్ ఫైనల్‌కు త్రివిధ దళాధిపతులను ఆహ్వానించిన బీసీసీఐ

**ముంబై :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ జూన్ 3వ తేదీన అహ్మదాబాద్‌లో జరగనున్నది. అయితే ఆ ఫైనల్ కు త్రివిధ దళాలకు చెందిన అధిపతులను ఆహ్వానించినట్లు బీసీసీఐ ఇవాళ చెప్పింది. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారతీయ రక్షణ దళాలు ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలను ఆపరేషన్ సింధూర్‌తో ధ్వంసం చేశారు. వాస్తవానికి ఆ ఆపరేషన్ చేపట్టి సమయంలో ఐపీఎల్ మ్యాచ్‌లను కూడా రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇక ఐపీఎల్‌లో ప్లే ఆఫ్స్ దశ ప్రారంభంకానున్నది. ఇవాళ తుది లీగ్ మ్యాచ్ జరగనున్నది. గురువారం క్వాలిఫైయర్ 1 మ్యాచ్ జరగనున్నది. ఆపరేషన్ సింధూర్‌లో ధైర్యసాహసాలను ప్రదర్శించిన సైనికులకు నివాళి అర్పించేందుకు బీసీసీఐ ప్లాన్ వేసింది. దీనిలో భాగంగా ఐపీఎల్ ఫైనల్‌కు త్రివిధ దళాధిపతులను ఆహ్వానించింది. ఆర్మీ, నేవీ, ఎయిర్ డిఫెన్స్‌కు చెందిన టాప్ ఆఫీసర్లను, సైనికులను కూడా ఫైనల్‌కు ఆహ్వానించారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకోనున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. సైనిక దళాల ధైర్యం, తెగువ, నిస్వార్థ సేవ పట్ల బీసీసీఐ సెల్యూట్ చేస్తుందని సైకియా పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో చూపిన సైనికుల తెగువను ఆయన ప్రశంసించారు. సైనికులు తమ సత్తాతో దేశాన్ని రక్షించినట్లు చెప్పారు. యావత్ దేశ ప్రజలకు ప్రేరణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మన సైనిక దళాలను, హీరోలను గౌరవించాలన్న ఉద్దేశంతో.. ముగింపు వేడుకలను వారికి అంకితం ఇచ్చేందుకు




నిర్ణయించామని ఆయన చెప్పారు.

# స్పోర్ట్స్

## సూర్యకుమార్ వరల్డ్ రికార్డు.. సౌతాఫ్రికా కెప్టెన్‌ను దాటేశాడు



ఐపీఎల్-2025లో టీమిండియా టీ20 కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ దుమ్ములేపుతున్నాడు. సోమవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ అద్భుతమైన హాఫ్ సెంచరీతో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో 39 బంతులు ఎదుర్కొన్న సూర్యకుమార్.. 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ క్రమంలో సూర్య భాయ్ ఓ వరల్డ్ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. టీ20 క్రికెట్‌లో వరుసగా అత్యధిక సార్లు 25 పరుగులు దాటిన క్రికెటర్‌గా సూర్య చరిత్రపుటలెక్కాడు. ఐపీఎల్-2025 సీజన్‌లో ఈ ముంబైకర్ వరుసగా 14 సార్లు 25 పైగా పరుగులు చేశాడు. దీంతో ఈ ఫీట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా పేరిట ఉండేది. బావుమా వరుసగా 13 టీ20 మ్యాచ్‌లలో 25 ప్లస్ పరుగులు చేశాడు. తాజా మ్యాచ్‌తో ప్రోటీస్ కెప్టెన్‌ను సూర్య అధిగమించాడు. ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు ఆడిన సూర్యకుమార్ 640 పరుగులు చేశాడు. ఆరెంజ్ క్యాప్ రేసులో మూడో స్దానంలో కొనసాగుతున్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ముంబై ఇండియన్స్‌పై 7 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో పంజాబ్ టాప్ స్దానాన్ని సుస్థిరం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. సూర్యకుమార్ (39 బంతుల్లో 57బీ 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (15 బంతుల్లో 26బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడారు. అర్ష్‌దీప్, యాన్సెన్, వైశాక్ తలా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం పంజాబ్ కింగ్స్ 18.3 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి 187 పరుగులు చేసి గెలుపొందింది.